# ఐ లైకిట్

మాంఛి ఎండలో ఐస్ వేసిన మామిడికాయ ముక్కలు తిని సర్బత్ తాగాలనుంటుంది. (ఎవరింటికేనా వెళ్తే కుంపటి వెలిగించి కాఫీ పెట్టి ఇస్తారు తెలుగువాళ్ళు) వర్షంలో ఏం చేయాలనుంటుంది?

వర్షం కురుస్తూండే మొక్కజొన్న పొత్తులు కాల్చేచోట రిక్షాను ఆపుచేసి వేడి వేడి పొత్తులు రెండు మూడు కాల్పించుకుని అవి తింటూ కబుర్లుచెప్పుకుంటూ సినిమాహాలు దాకా వెళ్తే ఆ తరువాత సహజంగా సినిమా అట్టే బాగులేక పోయినా ఫరవాలేదు.

ఇంటర్వెల్లో మళ్ళీ సోడావేసి నిమ్మకాయ రసం పిండిన మిరప కాయ బజ్జీలు కొరుక్కు తింటుంటే నెత్తిమీద చినుకులు పడుతున్నా తెలీదు. ఆఘూటు అటువంటిది.

ఏపని చేయడానికైనా సమయాలున్నాయి ఆ సమయాలు పాటిస్తే జీవితం ఎంతో అద్భుతంగా వున్నట్లనిపిస్తుంది.

మా వూళ్లో పెద్ద అరుగు మీద కూర్చుని చుట్టూ పిల్లలు అల్లరి చేస్తుంటే ఆ కబుర్లూచెప్పకుంటూ గెల తరువాత గెల పాలేరు కొట్టి స్తూంటే తాటి ముంజలు తిన్న రుచి ఆ పుట్టింటి రుచి మరపు రాదు.

ఇప్పుడు సాగదనుకోండి - ఎప్పుడేనా కాలవ గట్టున చీకట్లో చేయి చేయి కలిపి షికారుకెళ్తే కొంచెం హుషారుగా వుంటుంది. షికారు కని వెళ్ళం అనుకోండి-ఏ బజారుకో ఎవరింటికొ వెళ్ళి తిరిగివచ్చినట్లను కోండి.

చాకింటి మడతలు చక్కగా చాపమీద పేరుస్తుంటే చూడ ముచ్చ టగా ఉంటుంది. (మడత విప్పిచూస్తే చింపుకొచ్చి నందుకు గందరగో ళంగా వుండొచ్చు) మంచం నల్లుల కుక్క అయినా పక్కమీద తెల్లటి దుప్పటి నిండుగా పరిస్తే అందుమీద నడుం వాల్చుకోగానే హాయనిపి స్తుంది.

చెంబులూ గిన్నెలూ అన్నీ చక్కగా తోముకుని అలమార్లోతళ తళలాడేలా అమరిస్తేవాటిని చూసి ఇల్లాలి మనసుకూడా స్టీలు గిన్నెలాతళ తళ లాడుతూ వుంటుంది.

పెట్టెముందు కూర్చుని పట్టుచీర మడతల్లో దాచుకున్న రూపాయ నోట్లతో బాటు పాత ఉత్తరాలు చుట్టిన సెంటు రాసినసిల్కు జేబురుమాల దోసిట్లోకి తీసుకుంటే జీవితమంతా ఘుమ ఘుమలాడిపోయినట్లుంటుంది.

కాపురానికొచ్చినపుడు పుట్టింటినించి తెచ్చుకున్న పెట్టె - దాని మూత తెరిస్తే నిండా అపురూపమైనవస్తువులే - అతి మనోహరమైన జ్ఞాపకాలే

బొట్టు పెట్టి - పూసలూ - దారాలు అల్లికరుమాళ్ళు - మీరు అప్పు డప్పుడుపంపినవీ - నేను మీకు గుర్తుగా బహూకరించినవి - వెండి సబ్బు బిళ్ళ పెట్టి - పన్నీరు బుడ్డి - దీనితో పన్నీరు ఎప్పుడైనా జల్లుకున్నామా.... (బహుశ మనం జల్లుకోడానికి కాదేమో) గంధపు గిన్నె ....మీరూ నేనూ పూసుకోడానికి - మీకంత ఓపికెక్కడిది? కూర్చుని గంధం పూయించు కుంటారా....వోచెంప నిద్ర పూరుకొస్తూంటే - మీ ఫ్రెండ్స్ ఎవరైనా వచ్చినపుడు ఈపన్నీరు బుడ్డి. గంధపుగిన్నె బల్లమీద నింపిపెడతాను. మీరు ఒకసారి పన్నీరుజల్లి గంధం పూశారా మొదలుకూ - మళ్ళీమీజోలికి రారు. మీకు మతిపోయిందనుకుంటారు తమలపాకుల పళ్లెం - ఇందులో ఆకులు వక్కపొడి భరిణెలోవక్కపొడి పెట్టుకుని సున్నం చేత్తోపట్టు కుని మీరున్నచోటికి నేను రావాలన్నమాట. ఐ డోంట్ లైక్ ఆల్ దిస్ - నే న్రానురాను. రానంటే రాను.

అబ్బ. ఈపెట్టిముందు కూర్చుంటే కాపురాని కొచ్చినప్పట్నుంచీ. నాటినుంచి నేటివరకు ఎన్నెన్ని మధుర స్మృతులో - పది పదిహేనేళ్ళ నుంచీ మీరు తెచ్చిన జీతాలన్నీ ఇందులోనే ఈ బట్టల మడతల్లోనే దాచి పెట్టి సంసారంచేశాను. ఆ రూపాయలన్నీ ఎక్కడకు వెళ్లి పోయాయం టారూ? మనకొచ్చిన ఏళ్ళన్నీ ఎక్కడ్నుంచి వచ్చి ఎక్కడకు వెళ్తు న్నాయో. ఆ రూపాయలన్నీ అక్కడికే వెళ్ళుంటాయి. ఆ రూపాయలన్నీ ఈ పెట్లోంచే మాయ మైనాయి. కావాలంటే పెట్టె బోర్లించి చూస్కోండి - మీడబ్బు నే నెక్కడా దాచలా - ఓ సారి ఓ రెండు పదిరూపాయల నోట్లు హఠాత్తుగా నానిగాడి పట్టులాగు మడతల్లోకి ఎలా వెళ్ళి దాక్కు

న్నాయో. ఏదో పండుగరోజు పట్టులాగు తీసేసరికి రెండు పదిరూపాయల నోట్లు కనిపించాయి. అది మన డబ్బే — కాని ఎంత ఆనందం ఎంత అద్భుతం కలిగించాయి ఆ దొంగనోట్లు- (నోట్లు దొంగవి కావు. దొంగల్లా దాక్కున్నాయి కనుక దొంగనోట్లన్నాను.)

మైడియ్యర్ సార్: ఏవీ మీకు జ్ఞాపకంవుండవు. మీ జేబుల్లో. అన్ని జేబుల్లోనూ తలోకాస్త చిల్లర-డబ్బులూ-నోట్లూ వెతుక్కున్నప్పుడల్లా దొరుకుతాయి. నేను ఉత్తరాలకోసం సెర్చి చేసినపుడు నాకు కొన్ని దొరుకుతాయిలేండి. అవన్నీ తెచ్చి పూసల మణిపర్సులో పెట్టి-పూసల మణిపర్సు మరో ట్రాఫీల డబ్బాలో పెట్టి ట్రాఫీల డబ్బా పెట్లో మూల దాస్తాను. ఆ చిల్లర చివరికి చిన్న నోట్లు మనకు నెలాకర్లో సినిమా కెళ్ళడాన్ని మీకు చిల్లర ఖర్చులకు ఇంపీరియల్ బ్యాంక్‌లా పని చేసేది. ఏ ండీ బేంకులో డబ్బు యింతకంటే ఎక్కువుంటుందా అంటే మీరు పగలబడి నవ్వారు అప్పుడొకసారి.

నా పెట్టెమూత తెరిస్తే అక్కడనుంచి కదల బుద్దెయ్యదు. పిల్లలు చుట్టూమూగి అదేమిటి ఇదేమి టంటారు. మీరంతా ఇందులోంచే పైకొచ్చారు — దేవుడుతెచ్చి మిమ్మల్ని ఇందులోదాచాడు. ఒక్కొక్కరు బైటకొచ్చారు. అంటే ఆశ్చర్యంతో వాళ్ళు చూస్తూంటే నాకు నవ్వొచ్చేసేది

మీరోసారి ఫొటోకి రమ్మన్నారు.

ఫొటో తీయించుకోడాని కెళ్ళడమంటే నాకు మాచెడ్డచిరాకు.

నా కక్కడేమీ సంతోషంగా వుండదు.

"ఒకమాటు నవ్వండి. ఇటు చూడండి" అని అర్డరు వేస్తాడు. వాడు నవ్వమన్నప్పుడు నవ్వి. వాడు ఏడవమన్నప్పుడు ఏడవడాని కొచ్చామను కుంటూన్నాడేమో__ ఆఫొటొగరాప్పంతులు. తీరా ఆఫొటోలో

బొమ్మలు మనలను వెక్కిరిస్తున్నట్లున్నాయి. మనలోలేని గుణాలన్నీ బయటకుతీస్తాడు ఫొటోలవాడు. నాకు ఫొటో స్టూడియోకంటే బట్టల షాపు కెళ్ళడమంటే చాలా సంతోషంగా వుంటుంది. — వాడే చిరునవ్వులు చిందిస్తు మనకెదురవుతాడు. రకరకాల బట్టలు వాడు విసుక్కోకుండా చూపిస్తాడు. అవన్నీ మనం కొంటామనుకుంటాడు. అన్నీ మనం కొనుక్కోలేం. మనం కొన్నే కొనుక్కున్నా ఆ కొన్నిటికే బిల్లురాసి డబ్బులు పుచ్చుగుని "థాంక్యూ" అంటాడు ఇంకా నేను వెనక్కి జాకెట్టు గుడ్డలకేసిచూస్తోంటే - పద పద అని విసుక్కుంటూ గొడ్డును తోలినట్లు తోల్తారు. ఐ డోంట్ లైక్ ఆల్ దిస్....మీరు బిల్లుపేచేస్తున్నప్పుడు కూడా ఆదర్శ హాస్యేండువలె చిరునవ్వులు చిందిస్తూ వుండాలి.

ఎక్కడున్నా సుఖంగా. సరదాగా. ఈజీగా. హాయిగా జీవితం లాగించెయ్యాలి: ఎప్పుడూ ఏడుసూ ఈసురోమని వుండేకంటె మిరపకాయ బజ్జీలు తింటూ కాల్చిన మొక్కజొన్న పొత్తులుగానీ. వేయించిన వేరుశనగ పలుకులు కానీ తింటూ. బెల్లంముక్క కొరుక్కుంటూ వర్షంలో అడిపా శిదపా తడుస్తూ యిటూ అటూ తిరుగుతూ సంతోషంగా జీవించే మనుష్యులంటే నాకెంతో ఇష్టం: బురదలో కూరుకుపోయిన బండి చక్రాల కంటే వానలో తార్రోడ్డుమీద పరిగెత్తే రిక్షాచక్రాలే బావుంటాయి.

వాన కురిస్తే. మెరుపు మెరిస్తే. ఆకసమున హరివిల్లు విరిస్తే.... ఐలైకిట్! ఐ లైకిట్!! ఐలైకిట్!!!